మీ గళం.. మా కలం...!
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066


రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :312 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 12-04-2025 పేజీలు :8 వెల : 3 రూ



# రైతుల అకౌంట్లోకి నగదు జమ

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు అన్నదాతలకు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. ఈ ప్రకృతి వైపరీత్యం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 23,364 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తాజాగా వెల్లడించారు. గడిచిన నెలలో కురిసిన వర్షాలకు 8,408 ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ నష్టపోయిన రైతులకు త్వరలోనే నష్టపరిహారం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అంతేకాకుండా.. ఏప్రిల్ 3వ తేదీ నుండి ఏప్రిల్ 9వ తేదీ వరకు కురిసిన వర్షాలకు మరో 14,956 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా వేశారు. ఈ మేరకు పూర్తి నివేదికలు అందిన వెంటనే ఈ రైతులకు కూడా పంట నష్టపరిహారం అందజేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం రైతుల పట్ల ఎల్లప్పుడూ సానుకూలంగా ఉంటుందని.. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు తక్షణ సహాయం అందించడానికి సిద్ధంగా ఉంటుందని మంత్రి తెలిపారు. గతంలో కూడా రాష్ట్రంలో అకాల వర్షాలు లేదా ఇతర ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగినప్పుడు ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం అందజేసింది. గత సంవత్సరం అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఎకరాకు రూ. 10,000 చొప్పున పరిహారం అందించింది. ఈ చర్య ద్వారా వేలాది మంది రైతులకు ఆర్థికంగా కొంత ఊరట లభించింది. ఈసారి కూడా అదే తరహాలో నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయమైన పరిహారం అందజేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.గురువారం కురిసిన వర్షాలు, వడగళ్ల వాన కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరానికి రూ. 20,000 పరిహారం చెల్లించాలని మాజీ మంత్రి టి హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తన నియోజకవర్గంలో పంటలు దెబ్బతిన్నాయని తెలుసుకున్న హరీష్ రావు వ్యవసాయ, ఉద్యానవన అధికారులతో మాట్లాడి రైతులకు వర్షం వల్ల ఎంత నష్టం జరిగిందో అడిగి తెలుసుకున్నారు. పరిహారం కోసం ఒత్తిడి తెచ్చేందుకు గణన నిర్వహించాలని ఆయన అధికారులను సూచించారు. చిన్న కోడూరు, నంగనూరు మండలాల్లోని కొంతమంది రైతులతో కూడా మాట్లాడి నష్టం గురించి ఆరా తీశారు. ఆయన రైతులను ఓదార్చి.. ప్రభుత్వం పంట నష్టాన్ని భర్తీ చేయించేందుకు పాటుపడతానని వారికి హామీ ఇచ్చారు.

## అదే మా మంత్రం..!



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం తన పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసిలో ప్రతిపక్షాలపై విమర్శలు చేశారు. దేశానికి సేవ చేయాలనే మా మంత్రం.. "సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్" అని ఆయన అన్నారు. దేశం కోసం మేం అదే ఆలోచనతో ముందుకు సాగుతామన్నారు. అధికారం దక్కించుకోవడానికి పగలు రాత్రి ఆటలు ఆడే వారు కుటుంబ అభివృద్ధిపై మాత్రమే దృష్టి పెడతారని విమర్శించారు. "పరివార్‌కే సాత్, పరివార్ కా వికాస్" వాళ్ల నినాదం అంటూ ప్రధాని ఎద్దేవా చేశారు. వారణాసిలో ప్రధాని మోదీ రూ.3880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. గత 10 సంవత్సరాలలో బనారస్ ఎంతో అభివృద్ధి చెందింది. నేడు కాశీ పురాతనమైనది కాదు, అది ప్రగతిశీలమైనది కూడా. కాశీ ప్రేమకు నేను రుణపడి ఉన్నాను. కాశీ నాది, నేను కాశీకి చెందినవాడిని అని మోదీ పేర్కొన్నారు.తన పార్లమెంటరీ నియోజకవర్గంలో అభివృద్ధి గురించి ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పూర్వాంచల్‌లో గతంలో ఆరోగ్య సౌకర్యాల కొరత ఉండేదని, కానీ నేడు కాశీ ఆరోగ్య రాజధానిగా మారుతోందని అన్నారు. ఈ రోజు ఢిల్లీ, ముంబైలలోని పెద్ద ఆసుపత్రులు మీ ఇంటి దగ్గరకు వచ్చాయి, ఇది అభివృద్ధి అంటే. గత 10 సంవత్సరాలలో మేం ఆసుపత్రుల సంఖ్యను పెంచడమే కాకుండా రోగుల గౌరవాన్ని కూడా పెంచాం. నేడు ఇండియా అభివృద్ధి, వారసత్వం రెండింటిలోనూ ముందుకు సాగుతోందని, కాశీ దీనికి ఒక అద్భుతమైన నమూనాగా మారుతోందని ప్రధాని 2లో

## కేటీఆర్ సంచలన ఆరోపణలు



హైదరాబాద్, ఏప్రిల్ 11: కొద్ది రోజులుగా హెచ్‌సీయూ భూముల వ్యవహారం రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. హెచ్‌సీయూ భూములు పరిరక్షించాలంటూ విద్యార్థులు ఆందోళనకు దిగగా.. ఆ భూములు తమవే అని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. హెచ్‌సీయూ భూముల వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. అలాగే ఈ భూములకు సంబంధించి ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుబడుతున్నాయి. తాజాగా మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు. హెచ్‌సీయూ భూముల వెనుక 10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం ఉందన్నారు. కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఆరోపించారు. అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. ఒక బీజేపీ ఎంపీ సపోర్ట్‌తో రేవంత్ రెడ్డి.. హెచ్‌సీయూ భూముల

## నిరుద్యోగులకు
### అదిరిపోయే గుడ్ న్యూస్



వరంగల్ : తెలంగాణ తెచ్చుకుంది ఉద్యోగాల కోసమేనని మంత్రి సీతక్క తెలిపారు. వరంగల్ ఎంకే నాయుడు కన్వెన్షన్‌లో ఇవాళ(శుక్రవారం) మెగా జాబ్‌మేళా 2లో

## తమిళనాట బీజేపీ



తమిళనాట బీజేపీ %-% అన్నాడీఎంకే పొత్తు ఖరారు అయింది. వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. సీఎం అభ్యర్థిగా పళనిస్వామి వ్యవహరించనున్నారు. రెండు పార్టీల పొత్తుపై బీజేపీ అగ్రనేత అమిత్‌షా ప్రకటన చేశారు. దీంతో అన్నాడీఎంకే అధికారికంగా %చీణూ% కూటమిలోకి జాయిన్ అయినట్లయింది. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేను అధికారం నుంచి గద్దె దించేందుకు తమ పార్టీ అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకుంటుందని కేంద్ర హోంమంత్రి, బీజేపీ ముఖ్య ఎన్నికల వ్యూహకర్త అమిత్ షా శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. 2026 లో తమిళనాడులో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన అన్నారు. బహిష్కరించబడిన అన్నాడీఎంకే నాయకులు ఓ పన్నీర్‌సెల్వం, ఏఎంఎంకే నాయకుడు టీటీవీ దినకరన్‌లను కూటమిలో చేర్చుకుంటారా అనే ప్రశ్నకు అమిత్ షా బదులిస్తూ, అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో బీజేపీ జోక్యం చేసుకోదని చెప్పారు.ఈ రెండు పార్టీలు జట్టు కట్టడంతో.. తమిళనాడు పాలిటిక్స్ ఆసక్తికరంగా మారాయి. ఇప్పటికే తమిళనాడు బీజేపీ చీఫ్‌గా నాగేంద్రన్‌ను ఖరారు చేసింది హైకమాండ్. గతంలో అన్నాడీఎంకేలో సుదీర్ఘకాలం పనిచేశారు నాగేంద్రన్.

## కేటీఆర్‌పై పీసీసీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, ఏప్రిల్ 11: ఫార్ములా ఈ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏదో ఒక రోజు అరెస్ట్ కాక తప్పదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. హెచ్‌సీయూ అంశానికి కేటీఆర్ అరెస్ట్‌కు లింక్ పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ మాట్లాడే మాటలకు చిన్న పిల్లలు సైతం నవ్వుకుంటున్నారన్నారు. పదేండ్లలో భూ దోపిడి చర్చకు సిద్ధమా?.. దమ్ము ధైర్యముంటే చర్చకు రండంటూ కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా సవాల్ విసిరారు. కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్



## చేతులు కలిపిన హైడ్రా

సాటిలైట్ సమాచారం తో చెరువులు ప్రభుత్వ స్థలాలు, రోడ్లు, కబ్జాలకు కళ్లెం వేయడానికి నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ తో హైడ్రా ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పంద పత్రాలపై హైడ్రా కమీషనర్ ఏవి రంగనాథ్, ఎన్ఆర్ఎస్సి డైరెక్టర్ ప్రకాశ్ చౌహాన్ సంతకాలు చేశారు. ఓఆర్ ఆర్ పరిధిలో భూముల వివరాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి హైడ్రా కసరత్తు ప్రారంభించిందని రంగనాథ్ చెప్పారు. ఎక్కడ చెరువు ఉంది? ఆ 2లో

# అదే మా మంత్రం..!

వెల్లడించారు. చికిత్స కోసం భూమి అమ్ముకోవాల్సిన అవసరం లేదని, చికిత్స కోసం అప్పు తీసుకోవాల్సిన అవసరం లేదని, చికిత్స కోసం ఇంటింటికీ తిరిగే నిస్సహాయత ఇక ఉండదని ప్రధాని మోదీ అన్నారు. ఇప్పుడు మీ చికిత్సకు అయ్యే ఖర్చును ఆయుష్మాన్ కార్డు ద్వారా ప్రభుత్వమే భరిస్తుందని పేర్కొన్నారు.

కాశీలోని ప్రతి ప్రాంతం విభిన్నం.. కాశీలోని ప్రతి ప్రాంతానికి భిన్నమైన సంస్కృతి ఉందని, ప్రతి వీధిలో భారతదేశం విభిన్న రంగు కనిపిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. ఈ రోజు కాశీని సందర్శించే వారెవరైనా అక్కడి సౌకర్యాలను ప్రశంసిస్తారు. భారతదేశ ఆత్మ దాని వైవిధ్యంలో ఉందని, కాశీ దాని అత్యంత అందమైన చిత్రం అని మోదీ అభివర్ణించారు. ఇక్కడ గంగా ప్రవాహంతో పాటు భారతదేశ చైతన్య ప్రవాహం కూడా ఉంది అని పేర్కొన్నారు.

# కేటీఆర్ సంచలన ఆరోపణలు

కుంభకోణానికి తెరతీశారని వ్యాఖ్యలు చేశారు. ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్ రెడ్డికి బ్రోకరిజం చేసిందన్నారు. అందుకు గాను .. సదరు కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డి పాలన అంటేనే.. మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడమనే త్రీడీ విధానంతో పేదల బతుకులను కాంగ్రెస్ నాశనం చేస్తోందని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు.

# చేతులు కలిపిన హైడ్రా

చెరువు విస్తీర్ణం ఎంత? కాలువలు, నాలాల పరిస్థితి ఏంటి..? అనే సమాచారంతో పాటు ప్రభుత్వ భూములు, పార్కులకు సంబంధించి సరైన హద్దులతో సమాచారాన్ని హైడ్రా సేకరిస్తుందన్నారు. ప్రభుత్వ, ప్రజావసరాలకు ఉద్దేశించిన భూముల వివరాలతో పాటు.. చెరువుల హద్దులు అందుబాటులో ఉంటే ఆక్రమణలకు ఆస్కారం లేకుండా ఉంటుందని హైడ్రా కమిషన్ రంగనాథ్ తెలిపారు. చెరువుల ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్లకు సంబంధించి హద్దుల విషయంలో ఎలాంటి అపోహలకు ఆస్కారం లేకుండా సరైన సమాచారం అందించడమే హైడ్రా ముందున్న లక్ష్యమని అన్నారు. 1970వ సంవత్సరంలో సర్వే ఆఫ్ ఇండియా సర్వే చేసిన టోపో షీట్లు, కెడెస్ట్రియల్ మ్యాప్స్, రెవెన్యూ రికార్డులు, చెరువులకు సంబంధించిన సమాచారంతో పాటు ఎన్ ఆర్ ఎస్ సీ శాటిలైట్ ఇమేజీలతో సమగ్ర సమాచారం అందుబాటులోకి తీసుకురావడమే హైడ్రా లక్ష్యంగా చెప్పారు.

సహకారం ఎలా ఉంటుంది?


విపత్తుల నిర్వహణ, నీటి వనరుల రక్షణ కోసం జియో ఆధారిత జియోస్పేషియల్ డేటా మద్దతు, సాంకేతిక సహకారం హైడ్రాకు అందుతుంది. రిమోట్ సెన్సింగ్ %�города +×ూ% సాంకేతికతను వినియోగించి తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్(టీసీయూఆర్) కోసం భౌగోళిక డేటాబేస్‌లను సమగ్రపరిచే భౌగోళిక పోర్టల్ అభివృద్ధితో పాటు జియోస్పేషియల్ డేటాబేస్ సృష్టికి సాంకేతిక మద్దతును బృందానికి అందిస్తుంది.భువాన్ పోర్టల్‌లో ఉన్న %ుజఖ=% పరిధిలో విపత్తు నిర్వహణ మరియు నీటి వనరుల రక్షణకు సంబంధితంగా ఉండే అన్ని వారసత్వ సమాచారాన్ని ఈ ఒప్పందం ప్రకారం %చీ=ూజ% అందించడానికి సిద్ధంగా ఉంటుంది. కొత్త 'జియోస్పేషియల్ డేటా పాలసీ %-% 2023' కు అనుగుణంగా 'భూనిధి' పోర్టల్‌లో ఉన్న అన్ని చారిత్రక భారతీయ రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహ డేటా %ుజఖ=% ప్రాంతాన్ని కవర్ చేసే మార్గదర్శకాలు అందుబాటులోకి వస్తాయి.

హై-రిజల్యూషన్ ఉపగ్రహ డేటా, వైమానిక ఫోటోగ్రఫీ, డిజిటల్ ఎలివేషన్ మోడల్స్ మొదలైనవి ఎన్ ఆర్ ఎస్ సీ ద్వారా కు అందుతాయి. ఉపగ్రహం / వైమానిక వనరుల నుంచి సంబంధిత డేటాను తయారు చేయడం, వాటి ఏకీకరణ, ఆస్తి నిర్వహణ / పర్యవేక్షణ కు సంబంధించిన సమాచార సేకరణలో హైడ్రాకు ఎన్ ఆర్ ఎస్ సీ నుంచి అందుతుంది. కి చెందిన 'నేషనల్ డేటాబేస్ ఫర్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్' వెబ్ పోర్టల్‌కు ఉచిత యాక్సెస్‌ను అందిస్తుంది. ఇది ఇంటిగ్రేటెడ్ ఏరో-స్పేస్ ఆధారిత విపత్తు డేటాను ఉన్న స్థితిలోనే విజువలైజేషన్ చేయడానికి వీలు కల్పిస్తుంది.

ఔటర్ రింగ్ రోడ్ వరకు ఉన్న ప్రాంతంతో పాటు చుట్టూ ఉన్న 27 మునిసిపాలిటీలు/ కార్పొరేషన్ల పరిధిలో చెరువులు, ప్రభుత్వ భూములు, పార్కులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి, విశ్లేషించి సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడానికి ఎన్ ఆర్ ఎస్ సీ %-% హైడ్రా సంయుక్తంగా కృషి చేస్తాయి.

# అంబేద్కర్ నగర్ ఏ ఎల్ ఎఫ్ 2 ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి) :తిరుమలగిరి మండల కేంద్రంలో ఈ కార్యక్రమంలో తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ శ్రీమతి ఎల్సోజు చామంతి నరేష్ తిరుమలగిరి మండల తహసిల్దార్ హరిప్రసాద్ తిరుమలగిరి మండలం అగ్రికల్చర్ ఆఫీసర్ నాగేశ్వరరావు తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ నరేష్ తిరుమలగిరి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ జితేందర్ తిరుమలగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేరాల వీరేష్ ప్రెస్ ఇంచార్జ్ కందుకూరిలక్ష్మయ్య ,కందుకూరి కృష్ణ ,బోండ్ల వంశీలు పాల్గొన్నారు



# నిరుద్యోగులకు అదిరిపోయే గుడ్ న్యూస్

నిర్వహించారు. ఈ మెగా జాబ్‌మేళాను మంత్రులు సీతక్క, కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. మెగా జాబ్‌మేళాకు భారీ స్పందన వచ్చిందని అన్నారు. భారీ సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 60వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తుచేశారు. త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఇలాంటి జాబ్‌మేళాను నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని సూచించారు. అవకాశాలు వస్తే వాటిని వదులుకోవద్దని అన్నారు. తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని చెప్పారు. సొంత ఊరు దాటితేనే.. భవిష్యత్తు బంగారం అవుతుందని మంత్రి సీతక్క తెలిపారు. 60 కంపెనీల ద్వారా 11వేల ఉద్యోగాలు కల్పిస్తున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల ముందు తాము చెప్పామని.. అందులో భాగంగానే ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌పై ప్రత్యేక దృష్టి సాధించారని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలపై పదేళ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 60వేల ఉద్యోగాలు కల్పించామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం రావాలంటే కష్టం.. అందుకే ఇలాంటి జాబ్‌మేళాను నిర్వహించామని తెలిపారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగం దక్కుతుందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# కేటీఆర్‌పై పీసీసీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు

కేసీఆర్ కుటుంబమని ఆయన అభివర్ణించారు. లిక్కర్ స్కాం చేసింది కూడా కేసీఆర్ కుటుంబమేనని ఆయన గుర్తు చేశారు. అడ్డమైన వాళ్లు వచ్చి మాట్లాడుతున్నారని.. ఈ మాటలను నమ్మకండంటూ తెలంగాణ ప్రజలకు పీసీసీ చీఫ్ సూచించారు. కేటీఆర్ ఇంతగా దిగజారుతాడా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబంపై సీబీఐతో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. చాలా తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ ధనం దోపిడి చేసింది కేసీఆర్ కుటుంబమేనని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు.బిల్లీ రావుతో కేటీఆర్ ఒప్పందం చేసుకున్నాడని పేర్కొన్నారు. కేటీఆర్ గుంటూరులో ఏం చదువు నేర్చుకున్నాడో అర్థం కావడం లేదన్నారు. సగం సగం తెలుసుకొని రాజకీయ లబ్ధి కోసం కేటీఆర్ మాట్లాడుతారంటూ ఎద్దేవా చేశారు. బీసీ కుల గణన వల్ల బీఆర్‌ఎస్ పార్టీలో వణుకు పుట్టిందన్నారు. బీఆర్‌ఎస్ పదేండ్లలో ఎన్ని వేల ఎకరాలను కొల్లగొట్టారో తెలియదా? అంటూ ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. రైతులు బాగు పడుతుంటే కేటీఆర్‌కి కడుపు నొప్పి వస్తోందని ఎద్దేవా చేశారు. ఏఐ టెక్నాలజీతో వీడియోలు చేయించి తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి పంపారంటూ బీఆర్‌ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. తెలంగాణకి ఉద్యోగాలు రాకూడదా? అంటూ బీఆర్‌ఎస్ నేతలు సూటిగా ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ దోపిడీని భరించ లేకనే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు గెలిపించారన్నారు. గత పదేండ్లలో జరిగిన భూ దోపిడీపై విచారణ జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మాహౌ జ్యోతిరావుహౌ పూలే జయంతి వేడుకలు

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి: జీవితంలో తాను చెప్పింది ఆచరించిన గొప్ప మనిషి వ్యక్తి విద్యావేత్త, సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి అన్నారు.శుక్రవారం హౌమహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చందానగర్ లోని హౌడఫ్ అండ్ డమ్ (చెవిటి మూగ) పాఠశాలలో జయంతి వేడుకలను హౌఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం రామస్వామి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు.సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవాతావాది అని, కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని



పూలే భావించారన్నారు. అంటరానితనం,బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి మెర్సీ, అధ్యాపకురాలు హౌశోభా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కౌండిన్య హౌనందూరి వెంకటేశ్వరరాజు, పాలం శ్రీను, బాలరాజు, జనార్ధన్, జిల్ మల్లేష్, సుబ్బయ్య, చంద్రశేఖర్, విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, గంజాయి డ్రగ్స్ నియంత్రణపై పోలీస్ కళాజాత





నాగారం నమస్తే హైదరాబాద్:( ఏప్రిల్ 11 ) మండల కేంద్రంలోనీ సంత బజారులో సైబర్ నేరాలపైన, అన్ లైన్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్ఐ ఐలయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కె. నరసింహ ఆదేశాల మేరకు ప్రజలకు పోలీసుకు మైత్రి కలిగి ఉండాలని పోలీస్ ప్రజా భరోస కార్యక్రమాన్ని గ్రామ పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రజల రక్షణ భద్రత కోసం పోలీసు వ్యవస్థ ఉందన్నారు.గ్రామంలో ప్రశాంత వాతావరణం, శాంతిభద్రతలు అదుపులో ఉంటే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయన్నారు.మహిళలను గౌరవించాలి, మహిళా రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి, మహిళలను, పిల్లలను వేదిస్తే షీ టీం నెంబరు 8712686056 కి ఫిర్యాదు చేయవచ్చు. కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా పోలీసు దర్యాప్తు ఉంటుంది.ఉచిత భాహుమతులు, తక్కువ రేటుకు వస్తువులు వస్తాయి, లాటరీ వచ్చినది, తక్కువ వడ్డీ లోన్ లు ఇస్తాము, డబ్బులు కడితే ఉద్యోగం ఇస్తాము, తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం వస్తుంది ఇలాంటివి ఎవరైనా అపరిచితులు ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా, మెసేజ్ ల ద్వారా తెలిపితే నమ్మి అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గురై డబ్బులు పోగొట్టుకోవద్దు బెట్టింగ్ ప్రకటనలు నమ్మి డబ్బులు బెట్టింగ్ పెట్టవద్దు, అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవద్దు. అశ్లీలపు వీడియో కాల్స్ మాట్లడి ప్రాణలమీదకు తెచ్చుకోవద్దన్నారు.రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తగా ఉండాలి, మద్యం తాగి వాహనాలు నడపవద్దు, పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు గంజాయి లాంటి మాదకద్రవ్యాలు మన గ్రామంలోకి రానివ్వద్దు, ఎవరైనా డ్రగ్స్ కు అలవాటు పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. పేకాట, బెట్టింగ్ లాంటి, బహిరంగంగా మద్యం తాగడం లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడవద్దు. వీటిపై పోలీసుకు సమాచారం ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకన్న కానిస్టేబుల్ శ్రీనివాస్,నరేష్,కమలాకర్, హోంగార్డు వీరన్న పోలీస్ కళాబృందం ఇన్చార్జి యల్లయ్య,గోపయ్య,చారి, కృష్ణ, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో.....ఎమ్మెల్యే గాంధీ సమావేశం

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు, పెండింగ్ పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై శుక్రవారం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ ఆరేకపూడి గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రథమ ప్రాధాన్యతగా పనులు చేపట్టాలని, కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, శంకుస్థాపన చేసిన పనులలో జాప్యం నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టెండర్లు పూర్తయిన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. వర్షాకాలం వచ్చేలోపు అన్ని పనులు పూర్తి చేసుకోవాలని, హా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా



అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని పీఏసీ ఛైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో హాజిహెచ్ఎంసి హా ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్ ఈ హా శంకర్ నాయక్, ఈఈలు హా ప్రసాద్, హా ఇంద్ర బాయి డీఈలు హా ఆనంద్ , దుర్గాప్రసాద్,విశాలాక్షి, ఏఈలు ప్రశాంత్, హా ప్రతాప్, సంతోష్ ,సంతోష్ రెడ్డి హా తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తిపన్ను వసూళ్లలో చందానగర్ సర్కిల్ కు నాల్గవ స్థానం




నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి : బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో 2024-25 ఆస్థి పన్ను వసూలు రికార్డు స్థాయిలో వసూలైన సందర్భంగా జిహెచ్ఎంసి రెవెన్యూ విభాగానికి (30 సర్కిళ్లకు) సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా చందానగర్ సర్కిల్-21 నాలుగవ స్థానం (4%ష్ర జూశ్రీఖఎవ%) వచ్చినందున చందానగర్ సర్కిల్ రెవెన్యూ విభాగనికి సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప కమీషనర్ పి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 109.54 కోట్ల ఆస్తి పన్ను వసూలైనట్లు తెలిపారు. అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు, టాక్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు మొత్తం బృందం సమిష్టి కృషి వల్ల ఈ ఘనత సాధించగలిగామని తెలిపారు. చందానగర్ రెవిన్యూ విభాగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ రెవెన్యూ విభాగం ఏఎంసీలు, టాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు. ఎర్లీ బర్డ్ స్కీం ద్వారా ఆస్తి పన్ను ఏప్రిల్ 30వ తేదీ లోగా చెల్లిస్తే 5 శాతం రాయితీ పొందే అవకాశం ఉందని, ఏప్రిల్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఎర్లీ బర్డ్ స్కీం అందుబాటులో ఉందని, కేవలం 2025-26 ఆర్థిక సంవత్సర ఆస్తి పన్నుకు మాత్రమే ఎర్లీ బర్డ్ స్కీం వర్తింస్తుందని, గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బకాయిలపై ఎర్లీ బర్డ్ స్కీం వర్తించదని ఉప కమీషనర్ తెలిపారు. శనివారం, ఆదివారం, సోమవారం ఏప్రిల్ నెలలోని అన్ని సెలవు రోజులలో బిల్ కలెక్టర్ అందుబాటులో ఉంటారని, సర్కిల్ ఆఫీస్ సిటిజన్ సర్వీస్ సెంటర్ కూడా అందుబాటులో ఉంటుందని, ఫోన్ పే, గూగుల్ పే, క్రెడిట్ కార్డ్, మీ సేవా సెంటర్లలో ఆస్థి పన్ను చెలించుకోవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా చందానగర్ సర్కిల్ ప్రజలకు ఉప కమిషనర్ మోహన్ రెడ్డి సూచించారు.

# సామాజిక రుగ్మతలను పారద్రోలేందుకు అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే - పేరాల శ్రీనివాస్

నాగారం నమస్తే హైదరాబాద్ :(ఏప్రిల్ 11) సామాజిక రుగ్మతలను పారద్రోలేందుకు అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ధర్మసమాజ్ పార్టీ సూర్యపేట జిల్లా ప్రచార కమిటీ సభ్యులు పేరాల శ్రీనివాస్ అన్నారు. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం నాగారం మండలం మామిడిపల్లి గ్రామంలో మాదిగ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీ, మరియు తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడుతూ తెలంగాణలో బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యస్థాపనకై ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వంపై పోరాటానికై డాక్టర్ విశారదన్ మహరాజ్ తలపెట్టిన ఒక లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏప్రిల్ 14 న అదిలాబాదు డైట్ కాలేజ్ గ్రౌండ్



లో జరిగే ప్రారంభ సభకు స్వచ్ఛందంగా తరలిరావాలని ప్రజలందరినీ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పేరాల పెద్ద శ్రీనివాస్ మహారాజ్, పేరాల వీరేష్ మహారాజ్, కనుకు అంజయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

ఘట్కేసర్ ఏప్రిల్ 11 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం (12.04.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం16.00 నుండి 16.30 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, వెస్ట్ కమల నగర్, భరత్ పూర్ కాలనీ, వినాయక నగర్, శ్రీనివాస నగర్ కాలనీ, ఓం విహార్ కాలనీ, మారుతి నగర్, ప్రశాంతి నగర్, శ్రీ సాయి నగర్, క్రాంతి కాలనీ, వి జి కాలనీ, వివేకానంద కాలనీ. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన నల్ల అండాలు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు. దేవరుప్పుల మండలం చిన్నమదూరు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించిన కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల ఆండాలు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగిందని కావున రైతులు ఐకెపి సెంటర్ల లోనే దాన్యం విక్రయించాలని దళారులను నమ్మి మోసపోవద్దని. ఐకెపి సెంటర్లలోనే రైతులకు మద్దతు ధర దొరుకుతుందని. సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ కూడా ఇస్తుందని. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కోసం ఎనలేని సేవలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు,పాల్గొన్నారు.

# న్యూస్ చానల్ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుచేసిన మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ) పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పై తప్పుడు ప్రచారం చేస్తూ, పబ్బం గడుపుకుంటున్నారని ఓ న్యూస్ ఛానల్, యజమాన్యం మీద ,మరియు యూట్యూబ్ ఛానల్ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనీ కఠినంగా, శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న పోలీస్ స్టేషన్ లో ఎస్సై సృజన్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ

ఈలాంటి తప్పుడు వార్తలను ఏ ఛానల్ ఐనా తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేదే లేదని, ప్రజా క్షేత్రంలో బుద్ధి చెప్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాసంపల్లి సాత్విక్,భాస్కర్ ,తోటకూరి వెంకన్న ,లోడంగి అశోక్ యాదవ్ , ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ , చింత నిఖిల్ , నాతి పూర్ణచందర్ ,ఉపేందర్ ,సురేష్ వివిధ గ్రామాల యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ గ్రామాన మాదిగలు సంబరాలు చేసుకోవాలి

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు: మాదిగ జె ఎ సి చైర్మన్ పిడమర్తి రవి

కాజీపేట్ ఏప్రిల్ 11 నమస్తే హైదరాబాద్ ఫాతిమా నగర్ లో మదర్ థెరిసా విగ్రహం దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గొప్ప నాయకుడు అని మాదిగల పక్షపాతి అని మాదిగ %జీూజ% చైర్మన్ పిడమర్తి రవి అన్నారు మాదిగ కుటుంబాలలో వెలుగు నింపిన మహానుభావుడు రేవంత్ రెడ్డి అని 9% రిజర్వేషన్ అమలు చేయడం గవర్నర్ సంతకం చేయడం అభినందనీయం అన్నారు. అందుకే గ్రామ స్థాయి నుండి పట్టణాలలో కూడా వాడవాడల్లో సంబురాలు జరుపుకోవాలని స్వీట్లు పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్ మాదిగ, కాడపాక రాజేందర్,మంద ఆరోగ్యం, వసంత రావు,నక్క మహేష్,మీసాల మహేష్,సుభాష్ శ్రీను,రఘురామ్ అభినయ్ తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షంతో అన్నదాతల ఆందోళన





నాగారం,నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 11) మండల పరిధిలోని వర్ధమానుకోట, లక్ష్మాపురం గ్రామాలలో గురువారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి ఐకెపి సెంటర్లలో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దవడంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంట ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన సమయంలో అకాల వర్షానికి తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అకాల వర్షంతో ఉరుములు మెరుపులు గాలి దుమారంతో వరిచేలు నేలకొరిగి వడ్లు రాలిపోయాయి.మామిడి తోటలలో చెట్ల కొమ్మలు విరిగి మామిడికాయలు నేల రాలాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తరపున నష్టపరిహారం చెల్లించి మమల్ని ఆదుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

## జామ మస్జీద్ మదర్సా అధ్యక్షులుగా మొక్తార్ ఖాదిరి





నమస్తే హైదరాబాద్ : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ జామ మస్జీద్ లో మదర్సా అధ్యక్షులుగా మొక్తార్ ఖాదిరి ని కబ్రిస్తాన్ అండ్ ఈద్గా అధ్యక్షులుగా. రెండవసారి. మీర్జా ఖదీర్ బైగ్ ని నియమించిన జామా మసీదు అధ్యక్షులు ఎం ఏ ఆర్ రెహమాన్ మత పెద్దలు కమిటీ సభ్యులు. ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న. జామా మజీద్ ఇమామ్ సాబ్.సాదికూల్ ఇస్లాం మిస్బాహీ ,ఎండి. నూరుద్దీన్, ఎండి. తాజ్ బాబా. ఎండి. ఫాసిద్దీన్. ఎండి గౌస్ భాయ్. ఎండి రఫీ, ఎస్ కె.సాబీర్.సయ్యద్ యూసుఫ్. వాజిద్. ఎండి అఫ్జల్. జహీర్. మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

నమస్తే హైదరాబాద్ : హన్మకొండ లోని, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతి రావు పులే చిత్ర పటానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు %ఆ% ఎం.ఎల్.ఏ. శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడతూ.. సమాజంలో అణగారికి వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త,మానవతావాది, మహాత్మా జ్యోతిరావు పూలే. పూలే ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తి దాయకమని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేందర్, బస్వరాజు శిరీష శ్రీమాన్, వేముల శ్రీనివాస్, మామిండ్ల రాజు, జిల్లా %×చీఖజ% చైర్మన్ కూర వెంకట్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్, సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, జన్ను రవి, గోరంటల రాజు,మల్లం కుమర్,బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి - బహుజన రాజ్యాధికార స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిబా ఫూలే

### సామాజిక తెలంగాణ మహాసభ కన్వీనర్ కొత్తగట్టు మల్లన్న

నమస్తే హైదరాబాద్ : తిరుమలగిరి మండల కేంద్రంలో శుక్రవారం రోజు మహాత్మా జ్యోతిబా ఫూలే 199 వ జయంతి సందర్భంగా తిరుమలగిరి ఫూలే-అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మల్లన్న , బహుజన యుద్ధనౌక డా. ఏపూరి సోమన్న , బిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా నాయకులు డా. ప్రవీణ్ కందుకూరి మాట్లాడుతూ.

అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి మహిళల విద్యకు బాటలు వేసిన ఆ మహనీయుడి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి పూలే

సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు.

సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని ఫూలే భావించాడు.

వితంతు పునర్వివాహాల గురించి ఫూలే ప్రజల్లోచైతన్యం తీసుకువచ్చి స్వయంగా వితంతువులకు వివాహాలు జరిపించాడు.

1864లో "బాలహత్య ప్రతిబంధక్ గృహ" స్థాపించి, వితంతువులెట్కన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచాడు. దేశంలోనే ఇటువంటి కేంద్రం స్థాపించడం ఇదే మొదటిసారి.

సత్యశోధక సమాజం తరపున ప్రారంభించిన 'దీనబంధు' వారపత్రికలో రెట్కతులు, కార్మికుల సమస్యలు, బాధలు వివరించేవారు.

భారతదేశంలో కులం గురించిన సిద్ధాంతాన్ని శాస్త్రీయంగా రూపొందించిన తొలి దార్శనికుడు ఫూలే. దుర్మార్గమైన కులవ్యవస్థ సమూలంగా నిర్మూలన కావాలని కోరుకున్న మొదటి వ్యక్తి పూలే

సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ ఫూలే తన గురువు అని డా బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు.

సమాజంలో వెనుకబడినవర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతికోసం చేసిన కృషికి ఆయనకు 'మహాత్మ' బిరుదు ఇచ్చారు.

నిరంతరం సమసమాజ స్థాపన కోసం పరితపించిన మహాత్మ ఫూలే సమన్యాయ సత్యశోధకుడు భారతదేశంలోని దళిత



బహుజన, ఆదివాసీ గిరిజన, ముస్లిం మైనార్టీలు కుల వ్యవస్థలో బానిసలుగా ఉన్నారనీ, వీరు అమెరికాలోని నల్లజాతి బానిసల్లాగా ఉన్నారని చెప్పిన మొట్టమొదటి వ్యక్తి ఫూలే.

కుల వ్యవస్థలోని బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడడమొక్కటే మన ముందున్న ప్రథమ కర్తవ్యంగా ఫూలే ప్రకటించారు.

బడుగులు బానిసలుగా ఉండడానికి దోపిడీ, అణచివేత, వివక్షలను అర్థం చేసుకోకపోవడం, అందుకు చదువు లేకపోవడమే మూలమని ఫూలే గ్రహించాడు.

మొట్టమొదటగా దళిత బాలికలకు పాఠశాల నెలకొల్పారు. ఆ తదనంతరం 1851లో మరో రెండు పాఠశాలల్ని నెలకొల్పారు. శ్రామిక ప్రజల కోసం 1855లో 'రాత్రి బడి'ని స్థాపించారు.

ఫూలే కేవలం శూద్ర వర్ణాల్లో అణిచివేతకు గురౌతున్న కులాల ప్రజల పక్షాన పోరాడటమే కాకుండా, అగ్రవర్ణ వితంతువుల పునర్వివాహానికి గొప్ప కృషి చేశారు.

బ్రిటిష్ వలస వాదులకు '1882లో హంటర్ కమిషన్‌కు' శూద్రాతి శూద్రులకు చదువు చెప్పించాల్సిన అవసరం ఉందని నివేదికలిచ్చి, అస్పృశ్యుల కోసం బ్రిటిష్ వారిచే పాఠశాలల్ని ఏర్పాటు చేయించారు.

ఫూలే కేవలం కుల వ్యవస్థ వ్యతిరేకతే కాదు, సామ్రాజ్యవాద వ్యతిరేకత, కార్మికవర్గ, రైతాంగ పక్షంగా పోరాడే అవగాహన, కార్యాచరణ ఉండేవి.

సత్యశోధక సమాజాన్ని విస్తరింపజేయడానికి, పాఠశాలలను ఏర్పాటుచేసి నడపడానికి ఆర్థిక, హార్దిక సహాయాలను అందించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ నాయకులు కడెం లింగన్న , బిసి సంక్షేమ సంఘం నాయకులు వంగరి బ్రహ్మం , గౌడ సంఘం నాయకులు గిలకత్తుల రమేష్ గౌడ్ , వెంకన్న , బిజెపి పార్టీ నాయకులు ధీనదయాల్ , యాదగిరి, బుషిపాక ఉదయ్ , ఎర్ర గణేశ్ , పోరెల్ల లక్ష్మయ్య , ఏపూరి యాకన్న , రాజు , నవీన్ , నాగరాజు , విజయ్ , రాము సేట్ , సంజీవయ్య , నాగు వెంకన్న , చేను శ్రీనివాస్ , మురళి , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



నమస్తే హైదరాబాద్ : :సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, విద్యావేత్త, రచయిత, సంఘ సేవకుడెట్కన జ్యోతీరావ్ ఫులే జయంతి పురస్కరించుకొని తిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి మహిళా విద్యకు పునాది వేసి1848 లో పుణేలో తొలి బాలికల పాఠశాలను స్థాపించారు. ఇది భారతదేశంలో తొలి బాలికల పాఠశాల. ఆయన అన్నివర్గాలకు విద్యను అందించాలన్న సంకల్పంతో పాఠశాలలు, గ్రంథాలయాలు స్థాపించారు. బాల్యవివాహాన్ని వ్యతిరేకిస్తూ, బాలికలకు విద్య అవసరమని ఆయన గట్టిగా నమ్మారు. 1873లో సత్యశోధక సమాజాన్ని స్థాపించి, సమాజంలో సమానత్వం, న్యాయం కోసం ఉద్యమించారు. ఇది బ్రాహ్మణాధిపత్యం, కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడింది. ఆయన రచించిన గులాంగిరి అనే గ్రంథం దాస్య జీవితం మీద ప్రబల విమర్శ. ఇది అణగారిన వర్గాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాజు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే సేవలు మరువలేనివి



నమస్తే హైదరాబాద్ : బహుజనుల సంక్షేమానికై కాంక్షించిన మహానేత, దేశ విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే సేవలు మరువలేనివని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అన్నారు.శుక్రవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, యూనిట్ 2 ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.నేడు అందరికీ విద్యావకాశం ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పూలే వంటి ఎందరో మహనీయుల దయవల్ల నేడు ప్రతి ఒక్కరికి చదువుకునే అవకాశం లభిస్తుందని గుర్తు చేశారు.అలాంటి మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ బాగా చదువుకొని ఉన్నత విద్యాభివృద్ధికి ఎవరికివారు కృషి చేసుకోవాలని సూచించారు. తద్వారా ఉజ్వల భవిష్యత్తు లభించి బతుకు బాగుంటుందని తెలిపారు.పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి బాగా చదివి పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ బొంకురి, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ యూనిట్ టు కోఆర్డినేటర్లు రేష్మ, గజెల్లి మోహన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## చెరువులు నింపాలని కోరితే తిడతారా. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్



**నమస్తే హైదరాబాద్ :** గ్రామాల్లో చెరువులు నింపి రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను రైతులు అడిగినందుకు అసహనంతో రైతులను కోపగించుకోవడం సిగ్గుచేటు అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొలనుపాక లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గురువారం కొలనుపాకలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే ఐలయ్యను స్వయంగా కలిసిన రైతులు నీరు అందక పంటలు ఎండిపోయి తాము నష్టపోయిన దుస్థితి చెబుతుంటే పట్టించుకోకుండా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. రైతులను ఓదార్చే ధైర్యం చెప్పవలసిన బాధ్యతతో ఉన్న ఎమ్మెల్యే కనీస హామీని కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వెళ్లిపోవడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం బేషారతుగా పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి, పిఎసిఎస్ డైరెక్టర్ ఆరె మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు మామిడాల భానుచందర్, మాజీ వార్డు సభ్యులు తోడేటి నరేందర్, నాయకులు బైరి కాలేంధర్ గౌడ్, ఎదునూరి భాస్కర్, దాసరి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## డాక్టర్.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం..

**నమస్తే హైదరాబాద్ :** ఏప్రిల్ 14, 2025న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి మరియు ఏప్రిల్ 11, 2025న మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి సందర్భంగా, శ్రీ. మారం జగదీశ్వర్ మరియు డాక్టర్.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం మరియు హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈరోజు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ ప్రాంతంలోని రక్త నిల్వల అవసరాలను తీర్చడం ద్వారా సామాజిక న్యాయం మరియు సేవ యొక్క డాక్టర్ అంబేద్కర్ వారసత్వాన్ని గౌరవించడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం. ఈ శిబిరం హైదరాబాద్ జిల్లా, నాంపల్లిలోని గృహకల్ప కాంప్లెక్స్, టీఎన్‌జీఓస్ యూనియన్‌లో జరిగింది, వివిధ ప్రభుత్వ శాఖల నుండి వచ్చిన ఉద్యోగులు ఉదారంగా రక్తాన్ని దానం చేశారు. సామూహిక బాధ్యత మరియు సమాజ సంక్షేమం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ టీఎన్‌జీఓస్ యూనియన్ ఈ ప్రయత్నానికి నాయకత్వం వహించింది. "డాక్టర్ అంబేద్కర్ జీవితం అట్టడుగు వర్గాల అభ్యున్నతికి మరియు న్యాయమైన సమాజ స్థాపనకు అంకితం చేయబడింది" అని ముఖ్య అతిథి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, గౌరవనీయులైన తెలంగాణ శాసనసభ స్పీకర్ గారు అన్నారు. "మన సమాజం యొక్క ఆరోగ్యం మరియు శ్రేయస్సుకు దోహదం చేయడం ద్వారా అతని ఆదర్శాలను ప్రతిబింబించడానికి ఈ రక్తదాన శిబిరం మా వినయపూర్వకమైన ప్రయత్నం" అని జనబ్ ఎండి.ఫహీముద్దీన్ ఖురేషి, ఉపాధ్యక్షుడు %ం% అధ్యక్షుడు, టిఆర్ఎంఐఇఎస్ మరియు ఎమ్మెల్సీ శ్రీ.కోదండరామ్ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంఎన్‌జె, ఓజిహెచ్, కింగ్ కోఠి, ఐపిఎం %ం%






తలసేమియా సిక్లే సెల్ సొసైటీ రక్త నిల్వ కేంద్రాలతో కలిసి నిర్వహించారు, తద్వారా రక్తం యొక్క సురక్షితమైన మరియు సమర్థవంతమైన సేకరణ జరిగింది. అవసరమైన పరీక్షలు నిర్వహించడానికి మరియు రక్తదానం తర్వాత సంరక్షణ అందించడానికి వైద్య నిపుణులు హాజరయ్యారు. శిబిరంలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులందరికీ, అలాగే ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వైద్య సిబ్బంది మరియు వాలంటీర్లకు టీఎన్‌జీఓస్ యూనియన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. సేకరించిన రక్తం అవసరమైన రోగులకు అందుబాటులో ఉంచబడుతుంది, తద్వారా కరుణ మరియు సేవ యొక్క డాక్టర్ అంబేద్కర్ సందేశం ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది.

## తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



**నమస్తే హైదరాబాద్ :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో తుడుం దెబ్బ రాష్ట్ర మహా సభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసిన ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు జల్లా నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ,రాష్ట్ర మహా సభలను ఈనెల 12,13,14 తేదీలలో కుమురం భీమ్,ఆసిఫాబాద్ జిల్లా కెరమేరి మండలం కొమురం భీమ్ యుద్ధ భూమి జోడేఘాట్ లో, నిర్వహించడం జరుగుతుందని,ఈ రాష్ట్ర మహా సభలకు తెలంగాణ రాష్ట్రము లోని, అన్ని జిల్లాలలోని మండల డివిజన్ కమిటీ లు, జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ బాధ్యులు అనుబంధ సంఘాల తుడుం దెబ్బ నాయకులు హాజరై ఆదివాసీల అస్తిత్వం పై కొనసాగుతున్న దమణ కాండకు వ్యతిరేకంగా పోరాటాలు చేసందుకు భవిష్యత్ కార్యాచరణ చేయటం జరుగుతుందని తెలిపారు. ఆదివాసీల,మనుగడ ను కోల్పోతున్న,ఆదివాసీ సమూహాన్ని చైతన్య పరచి భారత రాజ్యాంగం లోని ఆదివాసీ హక్కులు, చట్టాలను అమలు జరిగేందుకు దశల వారిగా ఉద్యమాలు కొనసాగించాలని, రాష్ట్రము లో ఆదివాసీల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారి తీవ్ర నిరాశ కు గురైందని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేస్తున్నాయని, ఆదివాసీల భూములు పరాయి వారికి గురైనాయని,ఆదివాసీలకు విద్యా,ఉద్యోగ, ఉపాధి అభివృద్ధి రంగాలలో ఎలాంటి పురోగతి లేదని, రాజకీయ పార్టీలు కేవలం ఆదివాసీలను ఓటు బ్యాంక్ గానే చూస్తున్నాయని, రాష్ట్రము లోని ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను చట్ట సభల్లో ఏకరువు పెట్టవల్సిన ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలం అయినారని, ఆదివాసీల పై జరుగుతున్న దాడులు కుట్రలను తిప్పికొట్టేందుకు ఆదివాసులు సంసిద్ధం కావాలని సంకల్పిస్తూ జోడెన్ ఘాట్ లో తుడుందెబ్బ రాష్ట్ర మహా సభలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మహా సభలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ కుడిమెత తిరుపతి, సోయం జంగు మాట్లాడుతూ తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలకు తెలంగాణ రాష్ట్రంలోని తుడుం దెబ్బ రాష్ట్ర జిల్లా మండల అనుబంధ సంఘాల నాయకులందరూ అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందేబ్బ రాష్ట్ర కో కన్వీనర్ కుడిమెత తిరుపతి తుడుందేబ్బ రాష్ట్ర కో కన్వీనర్ సోయం జంగు,మంచిర్యాల తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి కనకరాజు తోటి సేవ సంఘం జిల్లా అధ్యక్షులు. వల్క. చిలుకయ్య తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి ఆత్రం. అరుణ్ కుమార్ తుడుం దెబ్బ కాసిపేట మండల అధ్యక్షుడు సంద్ర. భూమన్న, మంచిర్యాల జిల్లా కార్యదర్శి తట్ర. అర్జున్ ఆత్రం సాగర్ తోటి నాయకులు శ్రీదేవి మహిళా నాయకురాలు ఆత్రం మురళి గ్రామ పటేల్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ సాగర్ జన్మదిన వేడుకలు....



**నమస్తే హైదరాబాద్ :** సీనియర్ జర్నలిస్ట్ దూడల సాగర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఆలేరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పట్టు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలియజేసిన వారిలో సీనియర్ జర్నలిస్ట్ సిరిగిరి స్వామి, భారత్ విభూషణ్ జాతీయస్థాయి అవార్డు గ్రహీత గంగాధరి సుధీర్ కుమార్, వస్పరి రామచంద్రం తదితరులు ఉన్నారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి..



**నమస్తే హైదరాబాద్ :** ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని సారాజి పేట గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దూడల ఆంజనేయులు గౌడ్ (45)రోజు మాదిరిగానే ఉదయం కల్లు తీసేందుకు తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో తీవ్ర గాయాలు కాగా అది గమనించిన స్థానికులు ఆలేరు ప్రభుత్వ దావకానకు తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాదులోని ఓ ప్రైవేట్ దావకానకు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు నాయకులు కోరారు.



## బుడగ జంగాల కుటుంబంలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు సన్న బియ్యంతో భోజనం.

**నమస్తే హైదరాబాద్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో బుడగ జంగాల కుటుంబంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యంతో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు భోజనం చేశారు. ఈ సందర్భంగా వారి ఇంట్లో భోజనం చేస్తూ సన్నబియ్యం పథకంతో పాటు ఇతర పథకాలు ఎలా ఉన్నాయో మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఈ సన్నబియ్యం తింటూ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పట్టణ నాయకులు కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి



నమస్తే హైదరాబాద్ :

ప్రభుత్వ డిగ్రీ కళాశాల హాలియా లో మహాత్మ జ్యోతి బాపులే 199వ జయంతిని పురస్కరించుకొని .కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి యాదగిరి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అన్ని సామాజిక వర్గాలని సంస్కార ఉద్యమ నాయకుడు .ముఖ్యంగా మహిళా విద్యా వ్యవస్థ అణగారిన వర్గాల అభివృద్ధి. బాలిక విద్యాభివృద్ధి సమాజంలో ఉన్నటువంటి వివిధ అభివృద్ధి నిరోధక విషయాలన్నీటిపై పోరాడిన వ్యక్తిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ డాక్టర్ కాంతయ్య, సిహెచ్ రాజు.. సీనియర్ అధ్యాపకులు డాక్టర్ వి యాదయ్య , డాక్టర్ ఎండిహా స్సేన, జి కవిత ,ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలే కు ఘన నివాళులు.....

నమస్తే హైదరాబాద్ : సంఘసంస్కర్తగా నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ, బడుగు బలహీన వర్గాల ప్రజలు విద్యను అభ్యసించేందుకు అనేక ఆటుపోట్లను ఎదుర్కొని దేశంలోనే మొట్టమొదటిసారిగా వెనుకబడిన తరగతులకు చదువుకునే అవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని బార్ అసోసియేషన్ అధ్యక్షులు మిరియాల వనమ రాజు అన్నారు. శుక్రవారం నాడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని న్యాయస్థానం సమీపంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా ఆయన మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పూలే దంపతులు విద్య కోసం, పిల్లల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, అభివృద్ధి కోసం చేసిన



కృషిని వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు తుంగ హరికృష్ణ, సీసా శ్రీనివాస్, కల్లూరి సిద్దులు, గొట్టిపాముల సాయి కృష్ణ, బి హనుమంతు, పి రవికుమార్, గ్యార పోశెట్టి, నాయకం రమేష్, తదితరులు పాల్గొన్నారు....

## అయ్యప్ప మహా పడిపూజ..

### అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు వంగాల చంద్రమౌళి ఆధ్వర్యంలో.....



నమస్తే హైదరాబాద్ :

మోటకొండూర్ మండల కేంద్రంలోని అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు వంగాల చంద్రమౌళి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైత్రమాసం ఉత్తర నక్షత్ర అయ్యప్ప స్వామి జన్మదిన నక్షత్రం సందర్భంగా మహా పడిపూజ కార్యక్రమాన్ని పురోహితులు రామడుగు మణికంఠ శర్మ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు మర్మముల సదాశివుడు, బచ్చ శ్రీశైలం, దయ్యాల పాండు, జూలికపల్లి రాములు, మానేగల విక్రం, వంగపల్లి మహేందర్, సురపంగ శ్రీనివాస్, తండ మల్లేష్, వస్పరి శ్రీకాంత్, సింగిరెడ్డి నవీన్ రెడ్డి, ఎత్తిరి అజయ్, బొట్ల మణికంఠ, నాకిర్త మణికంఠ, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు తగవు

### మాజీ ఎంపిటిసి ఆరె ప్రశాంత్ గౌడ్



నమస్తే హైదరాబాద్ : ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని తాజా మాజీ ఎంపీటీసీ ఆరే ప్రశాంత్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. నియోజకవర్గానికి సాగునీరు అందించే విషయంలో కావాలని బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని నియోజకవర్గంలో 120 చెరువులు నింపిన ఘనత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు చెందుతుందని గత 65 రోజులుగా కొలనుపాక వాగు ద్వారా అనేక గ్రామాలకు నీరు అందించడంతో వరి చెన్లు పచ్చగా ఉన్నాయని ఇది చూసి ఓర్వలేకే కొలనపాక లో ఐకెపి సెంటర్ ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యేతో స్థానిక టిఆర్ఎస్ నాయకులు వాగ్వాదానికి దిగారని దీనిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. టిఆర్ఎస్ నాయకుల తీరు మార్చుకోకపోతే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు., ఈ కార్యక్రమంలో రాఘవపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు వేకల ఉపేందర్,కొలనుపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టం విజెందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చాడ రాజు , వర్కింగ్ ప్రెసడెంట్ సొంటేం మహేష్ ,పార్టీ నాయకులు గాదె సోమిరెడ్డి ,మామిడాల నరసింహులు,అశోక్ ,రమేష్ , జూకంటి శ్రీను ,ఒగ్గు సంపత్,ఆలేరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి మహేష్,%చీూఖ×% అధ్యక్షులు గంధమల్ల నవీన్ , యువజన కాంగ్రెస్ నాయకులు , అశోక్ ,వర్దేశ్ మహేష్, మంగల్ పల్లి భారత్, దేగల చందు ,ఉదరి శ్రీకాంత్,బైరి మహేష్ ,భాను తదితరులు పాల్గొన్నారు..

## రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్న వారిపై

### అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడేందుకు

### ముస్లిం సోదరులు- దళితులు ఒక్కటవ్వాలి

### బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

నమస్తే హైదరాబాద్ : కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుందని తక్షణమే అందరూ మెల్కోని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని బర్రె జహంగీర్ఆరోపించారు. జై బాపు, జై బీం, జై సంవిధాన్ అంటూ ముస్లిం సోదరులు ఒక్కటవ్వాలని పిలుపునిచ్చారు.

శుక్రవారం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని ముస్లిం దుర్గాలలో తిరుగుతూ కర పత్రాలు అవీష్కరించారు. ఈసందర్భంగా బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. అమిత్ షా గాంధీని, రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను నిండు పార్లమెంట్లో అవమాన పరిచాడని అన్నారు. బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ.. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. గాంధీ, అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలను మేల్కొలిపి ఈనెల 05 నుండి 14వ తేది అంబేద్కర్ జయంతి వరకు జరిగే ఉత్సవ వేడుకల్లో ముస్లిం సోదరులు ఎక్కువగా పాల్గొన్ని వెన్నెల 14న ఉదయం 9 గంటలకు హైదరాబాద్ చౌరస్తా నుండి బీమ్ యాత్ర విజయవంతం చేయడం కోసం చేయడం కోసం ఈ ప్రచారం యొక్క ముఖ్య లక్ష్యం అని అన్నారు. ఆయా కార్యక్రమాలలో మాజీ కౌన్సిలర్ లు ఎండి సలావుద్దీన్ నజీమా, ఎండి అజీమ్, ఎండి లయక్ అహ్మద్, బబ్లూ, ఎండి అఖిల్, ఎండి రహీం, ఎండి భారీ, ఇటికల దేవేందర్ మాదిగ, సిరిపంగ శివలింగం, బానోత్ భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## మహాత్మా జ్యోతిరావు పూలె గారి జయంతి ....

నమస్తే హైదరాబాద్ :

సామాజిక వైతాళికుడు, అభ్యుదయవాది, సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలెగారి 198 వ జయంతిని శుక్రవారం ఆలేరు లోని బస్టాండ్ సమీపంలో గల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆలేరు మున్సిపల్ మాజీ చేర్మెన్ వస్పరి శంకరయ్యమరియు ఆలేరు పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ కార్యక్రమంలో ఏఎంసి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జూకంటి శంకర్ పార్టీ సీనియర్ నాయకులు కొలుపుల హరినాథ్ ఆలేరు పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు డాక్టర్,, మొరిగాడి వెంకటేశ్వర్లు గొర్ల మేకల పెంపకం దారుల జిల్లా డైరెక్టర్ జల్లి నరసింహులు యాదాద్రి భువనగిరి జిల్లా రవాణా ట్రాన్స్పోర్ట్ డైరెక్టర్పంతం కృష్ణ ఏఎంసీ మాజీ



మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్ బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శిలు సరాబ్ సంతోష్ దయ్యాల సంపత్సాయిగూడెం గ్రామశాఖ అధ్యక్షులు సుదీర్ కుమార్, ఎస్సీ విభాగం పట్టణ అధ్యక్షులు బెదరకోట దుర్గేష్ రైతు విభాగం ఆలేరు పట్టణ అధ్యక్షులు జూకంటి ఉప్పలయ్య సీనియర్ నాయకులుచీమ్మి శివమల్లు వస్పరి రవిచింతకింది వెంకటేష్ మైనారిటీ నాయకులు ఎండీ ఫయాజ్టీంకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే జయంతి



నమస్తే హైదరాబాద్ : మంచిర్యాల పట్టణంలో మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. సత్య ప్రచారక్ సమాజ్ జిల్లా అధ్యక్షులు మేడిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ 11ఏప్రిల్ 1827లో మహారాష్ట్రలోని సతర లో జన్మించిన పూలే తండ్రి గోవిందా రావు తల్లి చీమ్న బాయ్ తండ్రి పూల వ్యాపారం చేసుకుని బతికేవారు అందుకే పూలే అనే పేరు వచ్చిందని దేశంలో బాలికల కొరకు మొట్టమొదటి పాఠశాలలు ఏర్పాటు చేసిన చరిత్ర జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే లకే చెందిందని కొనియాడారు. భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రత్యక్ష పోరాటాలను నిర్వహించారని ఆయన సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంట్లో పెట్టి ఆమోదించే బాధ్యతను బిజెపి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లందరూ మతోన్మాదము కులన్మాదాలను విడిచిపెట్టి పూలే రాసినటువంటి గులాంగిరి చదివి అందరూ ఐక్యమై మతోన్మాద బ్రాహ్మణ శక్తులను ఓడించి రాజ్యాధికారం కై రావాలని ఈ డబ్ల్యూ ఎస్ కు వ్యతిరేకంగా పోరాడాలని అప్పుడే మహాత్మ జ్యోతిబాపూలే కలలు సహకారం అవుతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన అందరి బాధ్యత



నమస్తే హైదరాబాద్ : రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన అందరి బాధ్యత, హక్కు అని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం కొండాపురం, వాసాలమర్రి గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలను చేతిలో పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై జరుగుతున్న వివక్షతను ఖండిస్తూ భారత రాజ్యాంగం విలువలను భావితరాలకు తెలియజేయాలని, రాజ్యాంగ విశిష్టతను కాపాడాలని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాలా భాస్కర్ రెడ్డి, జిల్లా డొంకెన వెంకటేష్, మండల ఉపాధ్యక్షుడు భూక్య రాజారాం నాయక్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాయిల రఘు, గ్రామ శాఖ అధ్యక్షులు దొమ్మాట బాబు, కొన్నేదుర్వాసులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాతకు...కాంగ్రెస్ ప్రభుత్వ సంపూర్ణ సహకారం

- సెంటర్ల నిర్వాహకులు తరుగు పేరిట రైతుల పొట్టకొట్టొద్దు
- కేంద్రాల వద్ద...రైతులకు సకల వసతులు కల్పించాలి
- వరి ధాన్యం బస్తా 41 కేజీలకు మించి ఉండొద్దు
- కొనుగోలు కేంద్రాల వద్ద దందాలకు అవకాశం కల్పించొద్దు
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి

నమస్తే హైదరాబాద్ :
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సంపూర్ణ సహకారం అందిస్తుండగా, సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అన్నదాతలు లబ్ధి పొందాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బెజగామలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు సకల సదుపాయాలు కల్పించాలని, తేమ పేరిట కోత కోయకుండా ధాన్యాన్ని 41 కేజీలకు మించి తూకం వేయవద్దని స్పష్టం చేశారు. అంతేకాకుండా అకాల వర్షాలు పడుతున్నందున రవాణా వాహనాలు, గన్ని బ్యాగులు సిద్ధంగా ఉంచాలని, నిబంధన మేరకు దాన్యం కొనుగోలు చేయాలని సూచించారు.

ధాన్యం తరుగు పేరిట గతంలో ఫిర్యాదు రాగా, అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. సన్నధాన్యం సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉండగా, రూ 500 బోనస్ అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ధాన్యం విక్రయించిన 48 గంటల్లో డబ్బులు రైతుల ఖాతాలలో జమ అయ్యేలా చూడాలని తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లో దాన్యం నిల్వ ఉండకుండా చూడాలని, సెంటర్ల నిర్వాహకులు దళారీ దందా ప్రోత్సహించకుండా రైతులకు న్యాయం చేయాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సెంటర్ల వద్ద అధికారుల నిఘా కొనసాగాలని, రైతులకు సమస్యలు ఉత్పన్నమైతే ప్రభుత్వం, అధికారుల దృష్టికి తేవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహరెడ్డి, డాక్టర్ వహీద్, అక్కారం యాదగిరి, డిసిసిబి మాజీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ గంగాధర్, నేతలు శివారెడ్డి, సుఖేందర్ రెడ్డి, రాములు గౌడ్, , ఊడేం శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్ ,సంతోష్, పోచయ్య, బాబురావు, సత్యనారాయణ, గుంటుకు శ్రీనివాస్, రంగారెడ్డి, అశోక్, రాములు, నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం

## బిజెపి నేత బండారు మహేష్



నమస్తే హైదరాబాద్ : అధికారం కోసం ప్రజలను మభ్యపెట్టి ఆరు గ్యారెంటీ పథకాలు మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఏడాది అయినా ఇప్పటివరకు ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు అమలు కావడం లేదని గజ్వేల్ నియోజకవర్గం బిజెపి నేత బండారు మహేష్ విమర్శించారు . సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ , గ్యాస్ సిలిండర్ల పంపిణీ ,గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం జరుగుతుందని అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినప్పటికీ ఇప్పటికీ ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదని టిఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలో మోసపోయిన వాగ్దానం చూసి మోసపోయిన ప్రజలు బిజెపి పార్టీ వైపు చూస్తున్నారని నరేంద్ర మోడీ పాలనలో అభివృద్ధిలో ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామిగా నిలిచిందన్నారు . కాంగ్రెస్ పార్టీ నేతలు బిజెపి నేతల దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం సిగ్గుచేటు అని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నేతలు గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి పెట్టాలని లేనిపక్షంలో ప్రజా సమస్యలపై బిజెపి పార్టీ పోరాటం చేస్తుందని బండారు మహేష్ తెలిపారు .

ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ ,జనార్ధన్ ,సుమతి ,అరవింద్, పంజాల వెంకటేష్ గౌడ్ , రాజశేఖర్ ,పంజాల కుమార్ గౌడ్, సాయి గౌడ్ ,మమత ,సరిత , భక్తమాల, స్వరాజ్యలక్ష్మి ,బిజెపి నేతలు పాల్గొన్నారు.

# జడల యశిల్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

నమస్తే హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సాయికృష్ణవిద్యుత్ పమాదానానికి గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్నజె వై జి ఫౌండేషన్ అధినేత జడల యాశిల్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున సాయికృష్ణ కుటుంబ సభ్యులకు తనవంతు ఆర్థిక సహాయంగా 5వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతల దేవేందర్ గౌడ్, చుక్క శ్రావణ్, చుక్క సురేందర్, చుక్క చిన్న, చుక్క గణేష్, జిట్ట ప్రశాంత్ రెడ్డి, చింతల రాజేందర్ గౌడ్, వనగంటి భాస్కర్ యాదవ్, చుక్క నాగరాజు, చుక్క సునీల్, బోయ శ్రవణ్, చుక్క హరిబాబు, షేక్ సైదులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు





నమస్తే హైదరాబాద్ :
తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి మాట్లాడుతూ బడుగులు, అణగారిన వర్గాల అభ్యున్నతి, విద్య కోసం నిరంతరం శ్రమించిన మహానీయుడు మహాత్మా జ్యోతిబాపూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

తుర్కపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ దేశ్య నాయక్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషిచేసిన సామాజిక సంస్కర్త ,మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్య స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిబా పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కల్పన, ఆర్ ఐ లు జహంగీర్, రామారావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే

## విద్యావేత్త బండిరాజుల శంకర్



నమస్తే హైదరాబాద్ :
అంటరానితనం ఉద్ధృతంగా ఉన్నరోజుల్లో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన ధీరోదాత్తుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని సామాజిక సమరసత వేదిక తెలంగాణ ప్రాంత కళావిభాగం కన్వీనర్ బండిరాజుల శంకర్ అన్నారు. జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని పూలే విగ్రహానికి పూలమాల సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పూలే తన సహధర్మచారిణి సావిత్రిబాయి పూలేకి చదువు నేర్పి ఆమె అధ్వర్యంలో మహిళా విద్యాలయాలు స్థాపించి మహిళల అభ్యున్నతి కోసం పాటుపడిన స్త్రీ అభ్యుదయవాది అని అన్నారు. దంపతులిరువురు అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరు సల్పిన ఆదర్శ దంపతులు వారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సమరసత వేదిక సభ్యులు తరిగొప్పుల రమేశ్, జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, మహదేవుని కృష్ణమూర్తి, సందెన శంకర్, బీజన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

NH paper 12-04-25 (4).pmd 7 4/12/2025, 2:14 AM

# సినిమా



## ఈ ముద్దుగుమ్మలు స్టెప్పులేస్తే సినిమా హిట్ అవ్వాల్సిందే..

తెలుగు ఇండస్ట్రీలో హీరోలకే కాదు.. హీరోయిన్లకూ ఓ వెర్షన్ మాస్ క్రేజ్ ఉంటుంది. ముఖ్యంగా డ్యాన్స్ పాటల్లో తమ ఎనర్జీ, ఎక్స్‌ప్రెషన్లతో వెండితెరపై మెరుస్తూ ఉంటారు. అలాంటి స్టెప్పులతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న టాప్ స్టార్ హీరోయిన్లలో సమంతా రూత్ ప్రభు, తమన్నా భాటియా ముందు వరుసలో నిలిచారు.తమన్నా నటించిన ఆజ్ కి రాత్ పాట ఇప్పటికీ యూత్ ఫేవరెట్. ఆమె వేసిన స్టెప్పులు, స్క్రీన్ మీద చూపిన ఎనర్జీ అభిమానుల గుండెల్లో చెరగని ముద్ర వేసాయి. ఎంత మంది హీరోయిన్లు వచ్చినా ఈ పాటలో ఆమె వేసిన స్టెప్పులకు వచ్చిన క్రేజ్ మరో లెవెల్ లో ఉంటుంది. అలాగే సరిలేరు నీకెవ్వరులో మహేష్ బాబుతో చేసిన స్పెషల్ సాంగ్ కూడా భారీ హిట్టే. ఈ పాటలో ఆమె గ్లామర్, గ్రేస్ మిక్స్ అయిన డ్యాన్స్ స్టెప్పులు అభిమానుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇక సమంతా విషయానికి వస్తే.. ఊ అంటావా మామా పాట ఆమె కెరీర్‌లో ట్రెండింగ్ మైలురాయిగా నిలిచింది. పుష్ప సినిమాలో అల్లు అర్జున్‌తో కలిసి ఆమె చేసిన ఈ స్పెషల్ సాంగ్ యూట్యూబ్, సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యింది. ఈ పాటలో సమంత డాన్స్‌కి అద్భుతమైన ఫ్లెక్సిబిలిటీ, గ్రేస్, కంట్రోల్ కనిపించాయి. పాట స్టార్ట్ అయిన దగ్గర నుంచి ఎండ్ వరకు ఆడియన్స్ ఫుల్ అటెన్షన్ ఆమె పర్ఫార్మెన్స్ మీదే. తమన్నా, సమంతా ఇద్దరూ నటనలోనే కాదు.. డ్యాన్స్‌లోనూ టాప్ క్లాస్ పర్ఫార్మెన్స్ ఇచ్చారు. వీరి పాటలు సినిమాలకి ప్లస్ పాయింట్‌గా మారాయి. స్క్రీన్ మీద వారు స్టెప్పుల మీద పెట్టే కంట్రోల్, ఫీలింగ్ ఎలివేట్ చేసే మ్యానర్ యూత్‌కి బాగా కనెక్ట్ అయ్యింది. ప్రేక్షకుల డిమాండ్‌కు తగినట్టే వీరి సాంగ్స్ ప్లేలిస్టుల్లో ఎప్పటికీ టాప్‌లో ఉంటాయి. తమన్నా డ్యాన్సింగ్ డివాగా పేరు సంపాదించగా.. సమంతా గ్లామర్ ఐకాన్ గా నిలిచారు. వీరి స్పెషల్ సాంగ్స్‌కి యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్ వస్తుండటం సోషల్ మీడియాలో వావ్ కామెంట్స్ రావడం చూస్తే వీరి క్రేజ్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది.



## ప్రతి రోజూ పచ్చి బీట్ రూట్ తింటే ఏం జరుగుతుందో తెలుసా..?



బ్యూటీ సీక్రెట్ అంటే చాలా మందికి ముఖానికి వేసే క్రీములు, మాస్కులు గుర్తుకు వస్తాయి. కానీ అందం శాశ్వతంగా మెరవాలంటే శరీరాన్ని లోపల నుంచి ఆరోగ్యంగా ఉంచడం తప్పనిసరి. అలాంటి సహజ ఆహారాల్లో బీట్‌రూట్‌కు ప్రాధాన్యం చాలా ఎక్కువ. బీట్‌రూట్ ఆరోగ్య ప్రయోజనాలు అందరికీ తెలిసిందే కానీ దీనిని రోజూ తీసుకోవడం వల్ల చర్మానికి కలిగే లాభాల గురించి చాలా మందికి పూర్తిగా తెలియదు. ఇందులో నీటి శాతం, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటం వల్ల చర్మాన్ని తేమగా, మృదువుగా ఉంచడంతో పాటు ప్రకాశవంతంగా కనిపించేలా చేస్తుంది.బీట్‌రూట్‌లో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరానికి తేమను అందించడంలో సహాయకారిగా పనిచేస్తుంది. చర్మంలో తేమ తగ్గిపోయినప్పుడు అది పొడిగా మారి, ముడతలు ఏర్పడే అవకాశం ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో బీట్‌రూట్‌ను తీసుకోవడం ద్వారా సహజమైన తేమను చర్మానికి అందించవచ్చు. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతూ.. ప్రకాశవంతంగా మెరిపించేలా చేస్తుంది.

బీట్‌రూట్‌లో సహజంగా ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంపై వచ్చే చర్మ దద్దుర్లు, ఎరుపుదనం, వాపు వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. చర్మానికి మృదుత్వాన్ని ఇవ్వడమే కాకుండా చర్మం ప్రశాంతంగా కనిపించేలా చేస్తుంది. అలెర్జీకి గురయ్యే సెన్సిటివ్ స్కిన్ ఉన్నవారు దీనిని ఆహారంగా చేర్చితే మంచి ఉపశమనం పొందవచ్చు.చర్మానికి కావలసిన కొల్లాజెన్ అనే ప్రొటీన్ శరీరంలో తగ్గిపోయినప్పుడు, ముడతలు, నిగారింపు లోపాలు వస్తాయి. బీట్‌రూట్‌లో ఉన్న విటమిన్ సి, విటమిన్ ఇ వంటి పోషకాలు కొల్లాజెన్‌ను సహజంగా ఉత్పత్తి చేసేలా చేస్తాయి. ఇది చర్మాన్ని నిగారింపుగా, దృఢంగా ఉంచడంలో తోడ్పడుతుంది. వయస్సు పెరిగినప్పటికీ చర్మం యవ్వనంగా కనిపించాలంటే కొల్లాజెన్ స్థాయి సమతుల్యంగా ఉండటం అవసరం.

బీట్‌రూట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను నివారించి, చర్మాన్ని బయటి కాలుష్యం నుండి రక్షిస్తాయి. ఫలితంగా చర్మంపై ముడతలు లేదా వృద్ధాప్య లక్షణాలు వేగంగా కనిపించే అవకాశం తగ్గిపోతుంది. రోజూ బీట్‌రూట్ తీసుకుంటే చర్మం ఆరోగ్యంగా ప్రకాశవంతంగా ఉంటుంది.

మన శరీరంలో రోజూ అనేక రసాయనాలు, మలినాలు పేరుకుంటాయి. వీటిని బయటకు పంపించే గుణం బీట్‌రూట్‌లో ఉంటుంది. ఇది సహజ డిటాక్సిఫికేషన్ ఏజెంట్‌లా పనిచేస్తూ కాలేయాన్ని శుభ్రపరచుతుంది. ఈ చర్యల వల్ల శరీరం లోపల శుభ్రంగా ఉండటం వల్ల చర్మం పైకి మెరుస్తుంది. అంతర్గత ఆరోగ్యం మెరుగైతే అది బయటకు ప్రతిఫలించి చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా కనిపిస్తుంది. చర్మానికి ప్రకాశం రావాలంటే హార్మోన్లు సమతుల్యంలో ఉండాలి రక్తప్రసరణ బాగా జరగాలి. బీట్‌రూట్ ఈ రెండింటికీ సహాయపడుతుంది. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంతో పాటు శరీరానికి అవసరమైన ఐరన్‌ను అందిస్తూ గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. ఫలితంగా చర్మానికి తగినంత ఆక్సిజన్ చేరి సహజంగా ప్రకాశవంతంగా తయారవుతుంది.ఇలా బీట్‌రూట్‌ను రోజూ ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు అందం కూడా మెరుస్తుంది. ఇది చర్మానికి అవసరమైన పోషకాలన్నింటినీ అందిస్తూ సహజంగా చర్మాన్ని మెరిసేలా ఉంచుతుంది. మార్కెట్‌లో దొరికే క్రీములు, మాస్కులతో కాదు.. ఇలా ఆహారంతో అందం పొందడమే నిజమైన బ్యూటీ టిప్.

## రూ.6 వేలకే ఓలా ఈవీ స్కూటర్ మీ సొంతం..



ఓలా ఈవీ స్కూటర్ ఎస్1ఎక్స్ ఫీచర్లు, బ్యాటరీ ప్యాక్ విషయానికి వస్తే ఈ స్కూటర్‌లో బ్లూటూత్ కనెక్టివిటీ, యూఎస్‌బీ ఛార్జింగ్ పోర్ట్, డిజిటల్ స్పీడోమీటర్ వంటి ఫీచర్లు ఆకట్టుకుంటాయి. అలాగే పనితీరు విషయానికి వస్తే ఈ స్కూటర్ 3కేడబ్ల్యూ గరిష్ట శక్తితో ఎలక్ట్రిక్ మోటారు, 3 కేడబ్ల్యూహెచ్ సామర్థ్యం ఉన్న లిథియం అయాన్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది. అలాగే ఈ స్కూటర్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 190 కిలో మీటర్ల మైలేజ్ ఇస్తుంది.మన దేశంలో ఓలా కంపెనీ చాలా ఈవీ స్కూటర్లు అందుబాటులో ఉంచింది. అయితే అన్ని వెర్షన్‌ల ఈవీ స్కూటర్ల కంటే ఓలా ఎస్1 ఎక్స్ ధర పరంగా చాలా సౌకర్యంగా ఉంటుంది. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలను దృష్టి పెట్టుకుని ఈ స్కూటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. తక్కువ ధరకు మంచి రేంజ్, పనితీరును అందించే ఎలక్ట్రిక్ స్కూటర్ ఓలా ఎస్1ఎక్స్ అని నిపుణులు చెబుతున్నారు. భారత మార్కెట్లో ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర సుమారు రూ.89,999. ముఖ్యంగా దూర ప్రయాణాలకు అనువైన స్కూటర్‌గా ఓలా ఎస్1ఎక్స్ ఉంది.

సూపర్ ఆఫర్ ఇదే ఓలా ఎస్1ఎక్స్ స్కూటర్‌ను ఫైనాన్స్ ప్లాన్ కింద ఈఎంఐపై కొనుగోలు చేయవచ్చు. అయితే మీరు ముందుగా రూ.6,000 డౌన్ పేమెంట్ చెల్లించి ఈ స్కూటర్‌ను సొంతం చేసుకోవచ్చు. అయితే మిగిలిన సొమ్మును రాబోయే 3 సంవత్సరాలకు ఏడాదికి 9.7 శాతం వడ్డీ రేటుతో సులభంగా రుణం అందిస్తారు. 36 నెలలపాటు నెలకు రూ.2877 ఈఎంఐ కింద చెల్లించాల్సి ఉంటుంది. అయితే వడ్డీ రేటు అనేది మీరు ఉండే నగరంతో పాటు బ్యాంకునకు అనుగుణంగా మారుతూ ఉంటుంది.

## ఐపీఎల్ చరిత్రలోనే అద్భుతం.. తొలి ప్లేయర్‌గా మిస్టర్ కూల్..




ఐపీఎల్ 2025లో 5 సార్లు ఛాంపియన్ అయిన చెన్నై సూపర్ కింగ్స్ పరిస్థితి దారుణంగా ఉంటుందని ఎవరూ ఊహించి ఉండరు. మరీ ముఖ్యంగా సీజన్ మధ్యలో ఎంఎస్ ధోని మళ్ళీ జట్టుకు నాయకత్వం వహిస్తాడని ఎవరూ ఊహించి ఉండరు. కానీ, ఇప్పుడు అందరూ ఊహించనిది చోటు చేసుకుంది.ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన కెప్టెన్ ఎంఎస్ ధోని మరోసారి చెన్నై జట్టుకు కెప్టెన్ అయ్యాడు. దీంతో, ఐపీఎల్‌లో ఇంతకు ముందు ఎప్పుడూ జరగని విచిత్రం చోటు చేసుకుంది. దీంతో, ఐపీఎల్ చరిత్రలో కెప్టెన్సీ వహించిన తొలి అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా ధోని రికార్డు సృష్టించాడు.అవును.. ఐపీఎల్ చరిత్రలో ఒక జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన తొలి అన్‌క్యాప్డ్ ఆటగాడిగా ఎంఎస్ ధోనీ నిలిచాడు. నిజానికి, 5 సంవత్సరాల క్రితం అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయిన ఆటగాళ్లను లేదా 5 సంవత్సరాలుగా ఏ అంతర్జాతీయ ప్లేయింగ్ ఎలెవెన్‌లో భాగం కాని ఆటగాళ్లను అన్‌క్యాప్డ్ ప్లేయర్‌లుగా పరిగణిస్తారు. టీమిండియా తరపున దాదాపు 500 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన ధోని 2020 ఆగస్టులో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. కానీ, జులై 2019 తర్వాత అతను ఏ అంతర్జాతీయ మ్యాచ్ ఆడలేదు. ఇలాంటి పరిస్థితిలో చెన్నై ధోనిని అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా జట్టులో రిటైన్ చేసుకుంది.దీంతో పాటు ఐపీఎల్‌లో అత్యంత పెద్ద వయసు కెప్టెన్‌గా ధోనీకి గుర్తింపు కూడా ఉంది. ధోని ప్రస్తుతం 43 సంవత్సరాల 278 రోజుల వయస్సుతో తన పాత రికార్డును తానే బద్దలు కొట్టాడు. అంతకుముందు, 2023 ఐపీఎల్ ఫైనల్‌లో జట్టుకు నాయకత్వం వహించాడు. అతని వయస్సు 41 సంవత్సరాల 325 రోజులు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..